MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

TS-bPASS

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

Happy 75th Independence Day
క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 19-07-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# అన్నదాత కోసం ఆధ్యాత్మిక ప్రార్థనలు..!!

- వర్షాల కోసం వేదమంత్రాల నడుమ మహాయాగం
- కాళేశ్వరంలో వరుణుడి అనుగ్రహం కోసం విశేష పూజలు
- రైతు బాగుంటేనే దేశం బాగుంటుందంటూ వరుణ యాగం

4లో






# నగరంలో మోస్తరు వర్షం

గ్రేటర్‌లోని పలు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వాన కురిసింది. రాత్రి 10గంటల వరకు బీహెచ్‌ఈఎల్‌లో 1.40సెం.మీలు, పటాన్‌చెరులో 1.18సెం.మీలు, లింగంపల్లిలో 1.19సెం.మీలు, అమీన్‌పూర్‌లో 1.08సెం.మీలు, మియాపూర్‌లో 1.0 సెం.మీల చొప్పున వర్షపాతం నమోదైనట్లు టీజీడీపీఎస్ అధికారులు వెల్లడించారు. రాగల 36గంటల్లో నగరంలోని పలు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వాన కురిసే అవకాశాలున్నట్లు అధికారులు తెలిపారు. కాగా శనివారం ఉదయం నుంచి రాత్రి వరకు నగరంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 31.5 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రతలు 23.5 డిగ్రీలు, గాలిలో తేమ 89శాతంగా నమోదైనట్లు అధికారులు వెల్లడించారు.

# పాలేరు ప్రగతి పనుల్లో వేగం పెంచండి

- నాణ్యతలో రాజీ పడితే సహించేది లేదు
- గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలి
- 'ప్రజా దర్బార్' దరఖాస్తులను వెంటనే పరిష్కరించండి
- ఉన్నత స్థాయి సమీక్షలో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశం

2లో



# పాలేరు ప్రగతి పనుల్లో వేగం పెంచండి

- నాణ్యతలో రాజీ పడితే సహించేది లేదు
- గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలి
- 'ప్రజా దర్బార్' దరఖాస్తులను వెంటనే పరిష్కరించండి
- ఉన్నత స్థాయి సమీక్షలో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశం

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** పాలేరు నియోజకవర్గ పరిధిలో కొనసాగుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాలని, ప్రజలకు వీటి ఫలాలు త్వరితగతిన అందేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. శనివారం కూసుమంచిలోని క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ అభివృద్ధి పురోగతిపై ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., పోలీస్ కమిషనర్ సునీల్ దత్‌తో కలిసి మంత్రి వివిధ శాఖల అధికారులతో సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇంజినీరింగ్ శాఖల వారీగా ఇప్పటివరకు మంజూరైన పనులు, టెండర్ల ప్రక్రియ, ప్రస్తుతం క్షేత్రస్థాయిలో సాగుతున్న పనుల ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. సాంకేతిక కారణాల వల్ల నిలిచిపోయిన టెండర్ల అడ్డంకులను వెంటనే తొలగించాలని ఆదేశించారు.

### గడువు దాటితే కుదరదు..

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. అభివృద్ధి పనుల నాణ్యతలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడేది లేదని స్పష్టం చేశారు. నిర్దేశిత గడువులోగా పనులన్నింటినీ పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, పెండింగ్ బిల్లుల వివరాలను



వెంటనే సమర్పించాలని సూచించారు.

### శాఖల మధ్య సమన్వయం ముఖ్యం

అభివృద్ధి పనులు వేగంగా సాగాలంటే వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం చాలా ముఖ్యమని మంత్రి పేర్కొన్నారు. అధికారులు ఒకరితో ఒకరు చర్చించుకుంటూ ముందుకెళ్లాలని, ఎక్కడైనా సమస్యలు ఎదురైతే వెంటనే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలన్నారు. 'ప్రజా దర్బార్' వేదికగా ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని, వీటికి అవసరమైన నిధులను ప్రభుత్వం మంజూరు చేస్తుందని భరోసా ఇచ్చారు. నియోజకవర్గ వ్యాప్తంగా పూర్తిస్థాయిలో భూముల రీ-సర్వే ప్రక్రియకు తగిన చర్యలు చేపట్టాలన్నారు. పాలేరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని మంత్రి ఆకాంక్షించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి, ఖమ్మం ఆర్డీవో ఎన్.శ్రీనివాస్, ఆర్ అండ్ బి ఎస్ఈ యుగంధర్ రావు, పీఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ ఇనుగుర్తి శ్రీనివాసచారి, నియోజకవర్గ పరిధిలోని ఎంపీడీవోలు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

# సక్సెస్ స్కూల్ పై కఠిన చర్యలు తీసుకోవాలి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మతమార్పిడి కేంద్రాలుగా మారుతున్న సక్సెస్ ది స్కూల్ పై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్రీయ హిందూ ధర్మ రక్షణ సంస్థ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆంజనేయులు డిమాండ్ చేశారు. పాఠశాల విద్యార్థులకు కల్మాను హోంవర్క్ లో రాయించడం, చదివించడం చేస్తున్న పాఠశాల యజమాన్యంపై మరియు సంబంధిత టీచర్ పై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని ఆంజనేయులు డిమాండ్ చేశారు.




# మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ భూష్మి శ్రీకాంత్ నేర సామ్రాజ్యం బట్టబయలు

- అంతర్రాష్ట్ర చోరీ ముఠా ఛేదన.. 6 మంది అరెస్ట్ -- ఇద్దరు పరారీలో
- 53 లక్షల విలువైన బంగారం, వెండి, నగదు, వాహనాలు, ఎలక్ట్రానిక్ వస్తువులు స్వాధీనం
- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్

**నల్గొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** రెండు తెలుగు రాష్ట్రాల్లో తాళాలు వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకుని వరుస చోరీలకు పాల్పడుతూ, పోలీసులకు సవాల్‌గా మారిన మోస్ట్ వాంటెడ్ నేరస్తుడు భూష్మి శ్రీకాంత్ అలియాస్ అమ్మిరాజు, రూపొందించిన అంతర్రాష్ట్ర చోరీ ముఠాను నల్గొండ జిల్లా పోలీసులు ఛేదించారు. ఈ ముఠాలోని ఆరుగురు సభ్యులను అరెస్టు చేయగా, మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారు. నిందితుల వద్ద నుంచి సుమారు 53 లక్షల విలువైన 260 గ్రాముల బంగారు ఆభరణాలు, 5 కిలోల వెండి ఆభరణాలు, 1 కోటి 50 లక్షల నగదు, రెండు టీవీలు, రెండు సౌండ్ బార్లు, ఐదు ద్విచక్ర వాహనాలు, ఏడు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ వెల్లడించారు.

### యువకులను మభ్యపెట్టి నేరాల వైపు మళ్లించిన శ్రీకాంత్

ఇటీవల అరెస్టైన భూష్మి శ్రీకాంత్‌ను విచారించగా, అతని నేర కార్యకలాపాలకు సంబంధించిన అనేక సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయని ఎస్పీ పవార్ తెలిపారు. శ్రీకాంత్ విజయవాడ, గుంటూరు, పల్నాడు, ప్రకాశం, నల్గొండ తదితర ప్రాంతాల్లో వైన్ షాపుల వద్ద పరిచయమైన యువకులను లక్ష్యంగా చేసుకుని ముందుగా వారికి మద్యం తాగించడం, డబ్బులు ఖర్చు పెట్టడం, వ్యక్తిగత సమస్యలను తెలుసుకుని సహాయం చేస్తున్నట్లు నమ్మకం కల్పించి, తనకు దగ్గర చేసుకునేవాడని విచారణలో తేలిందన్నారు. తర్వాత "తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలంటే చోరీలే మార్గం" అంటూ ప్రలోభపెట్టి వారిని నేరాల వైపు మళ్లించేవాడని వెల్లడించారు. తాళాలు ఎలా పగులగొట్టాలి, ఏ ఇళ్లను లక్ష్యంగా ఎంచుకోవాలి, రాత్రివేళల్లో ఎలా చోరీ చేయాలి, పోలీసుల కదలికలను ఎలా గమనించాలి, సీసీటీవీ కెమెరాలను ఎలా తప్పించుకోవాలి, దొంగిలించిన బంగారం, వెండిని ఎక్కడ విక్రయించాలి వంటి, అంశాలపై కూడా శిక్షణ ఇచ్చినట్లు




విచారణలో బయటపడిందన్నారు.

### మూడు ప్రత్యేక బృందాలతో ఆపరేషన్

శ్రీకాంత్ ఇచ్చిన సమాచారం ఆధారంగా తెలంగాణలో 28, ఆంధ్రప్రదేశ్‌లో 12 కేసులు కలిపి మొత్తం 40 చోరీ కేసులకు సంబంధించి దర్యాప్తు చేపట్టారు. జిల్లా ఎస్పీ పవార్ ఆదేశాల మేరకు సీసీఎస్ ఇన్స్పెక్టర్ ఎం. జితేందర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, మిర్యాలగూడ రూరల్ సీఐ పిఎన్డి. ప్రసాద్, మిర్యాలగూడ టూ టౌన్ ఎస్ఐ ఆంజనేయులు, మాడ్గులపల్లి ఎస్ఐ సురేశ్ యాదవ్ ఆధ్వర్యంలో, మూడు ప్రత్యేక పోలీసు బృందాలు ఏర్పాటయ్యాయి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నిరంతర నిఘా, ఖచ్చితమైన సమాచార సేకరణతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో విస్తృతంగా గాలింపు నిర్వహించి పిడుగురాళ్ల, అంజనీపురం, మండేపూడి ప్రాంతాల్లో ఆరుగురు నిందితులను అదుపులోకి తీసుకుని, విచారించగా పలు చోరీ కేసులు వెలుగులోకి వచ్చాయి.

### జైల్లో ఏర్పడిన పరిచయంతో నేరాలకు శ్రీకారం

విచారణలో మొత్తం తొమ్మిది మంది సభ్యులతో ఈ ముఠా ఏర్పాటైనట్లు పోలీసులు గుర్తించారు. వీరిలో తమ్మిశెట్టి నాగరాజు మినహా మిగిలిన వారికి గతంలో నేరచరిత్ర లేదని తెలిపారు. నాగరాజుపై ఆంధ్రప్రదేశ్‌లో 10కి పైగా కేసులు ఉండటంతో పాటు, ఒక దోపిడీ కేసులో ఏడు సంవత్సరాల జైలు శిక్ష కూడా పడింది. రాజమండ్రి సెంట్రల్ జైలులో శిక్ష అనుభవించే సమయంలోనే, భూష్మి శ్రీకాంత్‌తో పరిచయం ఏర్పడి, అనంతరం అతనికి ఆశ్రయం కల్పిస్తూ నేరాలకు సహకరించినట్లు విచారణలో తేలిందన్నారు.

### రెండు రాష్ట్రాల్లో 40 కేసుల్లో ప్రమేయం

ఈ ముఠా సభ్యులు ప్రధానంగా తాళాలు వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకుని రాత్రివేళల్లో చోరీలకు పాల్పడేవారని, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని మిర్యాలగూడ, నల్గొండ, వాడపల్లి, తిప్పర్తి, మాడ్గులపల్లి, చండూర్, కనగల్, డిండి, నరసరావుపేట, పిడుగురాళ్ల, విజయవాడ, బాపట్ల తదితర పోలీస్ స్టేషన్ పరిధిలో మొత్తం 40 ఆస్తి నేరాలకు పాల్పడినట్లు గుర్తించామని ఎస్పీ తెలిపారు. దర్యాప్తులో భాగంగా 12 వేర్వేరు నేర సంఘటనల ప్రదేశాల్లో లభించిన వేలిముద్రలు నిందితుల వేలిముద్రలతో సరిపోలినట్లు నిర్ధారణ అయిందన్నారు. అలాగే పలు ప్రాంతాల్లోని సీసీటీవీ దృశ్యాల ఆధారంగా కూడా నిందితులను గుర్తించామని చెప్పారు.

### నేరస్థులు తప్పించుకోలేరు : ఎస్పీ

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ. నేరస్థుడు ఎంత తెలివిగా ముఠాను నిర్మించినా, ఎంత జాగ్రత్తగా నేరాలకు పాల్పడినా చట్టం నుంచి తప్పించుకోలేరన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, శాస్త్రీయ దర్యాప్తు, ప్రజల సహకారంతో ప్రతి నేరస్థుడిని చట్టం ముందు నిలబెడతామన్నారు. యువత తప్పుడు ప్రలోభాలకు లోనై నేరాల వైపు వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ అంతర్రాష్ట్ర చోరీ ముఠాను సమర్థవంతంగా ఛేదించి నిందితులను అరెస్టు చేసిన సీసీఎస్ ఇన్స్పెక్టర్ ఎం. జితేందర్ రెడ్డి, డి. చంద్రశేఖర్ రెడ్డి, మిర్యాలగూడ రూరల్ ఇన్స్పెక్టర్ పిఎన్డి. ప్రసాద్, నిడమనూర్ ఎస్ఐ విజయకుమార్, సీసీఎస్ ఎస్ఐ యూ. సురేశ్‌తో పాటు కేసు ఛేదనలో పాల్గొన్న హెడ్ కానిస్టేబుళ్లు, విష్ణు వర్ధన్ గిరితో పాటు పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి నగదు బహుమతులు, ప్రశంసా పత్రాలను ప్రకటించారు.



## వరుణ దేవుడు కరుణించాలని కప్పల పెళ్లి...

**ట్రినిటీ పాఠశాలలో పింక్ కలర్స్ డే సెలబ్రేషన్**

**చౌటుప్పల్, జులై 18,క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ మున్సిపాలిటీ పట్టణంలోని ట్రినిటీ హైస్కూల్లో శనివారం ట్రినిటీ పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో పింక్ డే సెలబ్రేషన్స్, వానలు సమృద్ధిగా కురిసి పంటలు పండాలని కోరుతూ విద్యార్థులు కప్పల పెళ్లిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రినిటీ హైస్కూల్ ప్రిన్సిపాల్ కం డైరెక్టర్ డాక్టర్ ఉజ్జిని మంజుల చిన్నారి విద్యార్థులకు పింక్ కలర్ ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. చిన్నారి విద్యార్థులు ఇంద్రధనస్సు ఆకారంలో కలర్స్ ను ప్రదర్శించారు. వర్షాలు కురువక కరువు పరిస్థితులు ఉన్నందున విద్యార్థుల చేత కప్పల పెళ్లి నిర్వహింపజేశారు. ఈ కార్యక్రమంలో ట్రినిటీ హై స్కూల్ చైర్మన్ కె వి బి కృష్ణారావు, ఉపాధ్యాయులు స్వప్న, షాను, ఉమారాణి, అనిత, వరలక్ష్మి, మీనాక్షి,మౌనిక,శ్రావణి, అనూష, శోభ పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి జగదీశ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**మునుగోడు క్రైమ్ మిర్రర్ జులై18 :** తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలు మునుగోడు మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి,బాణా సంచా పేల్చి మిఠాయిలు పంపిణీ చేశారు.. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధికి కృషి చేసిన గొప్ప నాయకుడు జగదీష్ రెడ్డి అని గుర్తుకు తెచ్చారు. మారగోని అంజయ్య గౌడ్,మేకల శ్రీనివాస్ రెడ్డి,పాల్వాయి వెంకట్ రెడ్డి,సర్పంచ్ నన్నూరి భూపతిరెడ్డి,జంగిలి సాంబయ్య, పొలగొని సైదులు,గజ్జెల బాలరాజు గౌడ్, అయితగొని విజయ్ గౌడ్, జిట్టగొని మల్లేష్ యాదవ్, సురీగి రవి, లింగస్వామి,నాగేందర్, బండారు శ్రీనివాస్, బైరి నరేష్, రమేష్, బోయపర్తి సురేందర్, నందిపాటి వెంకన్న, సింగం సైదులు,వివిధ గ్రామాల సర్పంచులు, జిల్లా, నియోజకవర్గ ,మండల నాయకులు, అభిమానులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు..



## స్కాలర్‌షిప్,రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలి

**-ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు దాసరి ప్రకాష్,**

**-ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తీగుళ్ల శ్రీనివాస్**

**చౌటుప్పల్, జులై 18, క్రైమ్ మిర్రర్:** పెండింగ్‌లో ఉన్న సుమారు రూ.10,500 కోట్ల స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండలాధ్యక్షుడు దాసరి ప్రకాష్, కార్యదర్శి తిగుళ్ల శ్రీనివాస్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారంఈ మేరకు ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల కమిటీ ఆధ్వర్యంలో చౌటుప్పల్ మండల పరిధిలోని ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలతో శ్రీ చైతన్య పారామెడికల్ కళాశాలలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల అధ్యక్షులు దాసరి ప్రకాష్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తిగుళ్ళ శ్రీనివాస్ లు పాల్గొనిమాట్లాడుతూ... రాష్ట్రంలో వేలాది మంది విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించాల్సిన స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఇప్పటికీ విడుదల కాకపోవడం అత్యంత బాధాకరమని అన్నారు. ఈ కారణంగా అనేక ప్రైవేట్ కళాశాలలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, మరోవైపు విద్యార్థులు సర్టిఫికెట్లు పొందడంలో, ఉన్నత విద్య కొనసాగించడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.ప్రజాపాలన పేరుతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చినప్పటికీ, నేటికీ విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు సమయానికి విడుదల చేయకపోవడం వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులపై తీవ్ర భారం పడుతోందన్నారు. విద్య అనేది హక్కు తప్ప భారంగా మారకూడదని, ప్రభుత్వం వెంటనే



బకాయిలన్నింటినీ విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పెండింగ్ నిధులను విడుదల చేయకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో పాల్గొన్న ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలు విద్యార్థుల పెండింగ్ బకాయిల విడుదల కోసం ఎస్ఎఫ్ఐ చేపట్టే ప్రజాస్వామ్య పోరాటాలకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు . విద్యార్థుల ప్రయోజనాల కోసం ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని వారు కూడా కోరారు.ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య పారామెడికల్ ప్రిన్సిపల్ శేఖర్ రెడ్డి, ప్రతిభ ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శిలువేరు శ్రీనివాస్,నలంద డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కట్టెల లింగస్వామి , మాతృశ్రీ డిగ్రీ కళాశాల మహేందర్ రెడ్డి, జేబిఎం ఒకేషనల్ జూనియర్ జంగయ్య, శ్రీ గాయత్రి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఆంజనేయులు, బీఈ డీ కళాశాల ప్రిన్సిపల్ రాజశేఖర్, ఎస్ఎఫ్ఐ నాయకులు అరవింద్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో అట్టహాసంగా ఈశా గ్రామోత్సవం వేడుకలు

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం :** ఖమ్మంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో 18వ ఈశా గ్రామోత్సవం అట్టహాసంగా జరిగింది. ఈశా ఫౌండేషన్ జూలై 18న నిర్వహించిన ఈ క్రీడా పోటిల్లో 800 పైగా మహిళలు 65 జట్లుగా త్రోబాల్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జీవీ మాల్స్ ఎండీ ఉమా మహేశ్వర్ రావుగారు ముఖ్య అతిధిగా విచ్చేసి ఈశా గ్రామోత్సవం ద్వారా మహిళా సాధికారత సాధ్యమవుతుందని, జీవితంలో ఎన్నడూ బంతి పట్టుకోని మహిళలలు కూడా ఇంత ఉత్సాహంగా ఆడడం ఇంత మంది మహిళలతో వేదిక సందడిగా ఉండడం చూస్తే ఎంతో ఆనందంగా ఉంది అని తెలిపారు. పిల్లలూ పెద్దలూ అని తేడా లేకుండా అందరూ ఎంతో ఉత్సాహంగా వేడుకలో పాల్గొన్నారు.పోటిలో పాల్గొన్న 84 సంవత్సరాల నరసమ్మ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.వివిధ సాంస్కృతిక అంశాలతో కోలాహలంగా గ్రామోత్సవం జరిగింది. పోటీలు చూడడానికి విచ్చేసిన ప్రజలు కూడా మ్యూజికల్ చైర్స్, లెమన్ ఌ స్పూన్ గొనె సంచి పరుగు పందెం ఇంకా వివిదమైన సరదా ఆటలు ఉత్సాహంగా ఆడారు. 2004లో సద్గురు ప్రారంభించిన ఈశా గ్రామోత్సవం గ్రామీణ భారతదేశ స్ఫూర్తిని పునరుజ్జీవింప జేయడానికి ఉద్దేశించినది.ఆంధ్రప్రదేశ్ ఇంకా తెలంగాణలలో 15 జిల్లాలలో ఈ పోటీలు నిర్వహించబడతాయి. జూలై 18 నుంచి సెప్టెంబర్ 6



వరకు వరకు క్లస్టర్(జిల్లా స్థాయి)డివిజనల్(రాష్ట్ర స్థాయి) ఫైనల్ పోటీ-3 దశల్లో మ్యాచ్‌లు నిర్వహించబడతాయి ప్రతీ స్థాయిలో మొదటి నాలుగు స్థానాల్లో నిలిచిన జట్లకు మెరిట్ సర్టిఫికెట్ మరియు నగదు బహుమానం ఉంటుంది సద్గురు ఇంకా వేలాది మంది సమక్షంలో ఫైనల్ ఈవెంట్ ఈ ఏడాది సెప్టెంబర్ 6న ఈశా యోగా సెంటర్ కోయంబత్తూరులోని ఆదియోగి వద్ద జరగనుంది. విజేత జట్లకు ఈశా రిజువినేషన్ ట్రోఫీ ఇంకా నగదు బహుమతులు-వాలీబాల్ (పురుషులు): రూ.5 లక్షలు త్రోబాల్ (మహిళలు): రూ.5 లక్షలు. మొత్తంగా కోటి రూపాయలకు పైగా నగదు బహుమతులు ఉంటాయి.

## చేనేత సమస్యల పరిష్కారానికి కృషి


**సస్థాన్ నారాయణపురం, జూలై 18(క్రైమ్ మిర్రర్):** ఇటీవల జరిగిన చేనేత సహకార సంఘం ఎన్నికలలో నారాయణపురం చేనేత సహకార సంఘం అధ్యక్షనిగా గెలుపొంది బాధ్యతలు చేపట్టిన చిలుకూరి శ్రీనివాస్ శనివారం మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో చేనేత కార్మికులకు పేరుకుపోయిన సమస్యలను త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రితో సమావేశం ఏర్పాటు చేసి వాటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా ఎన్నికైన నూతన కమిటీని అభినందించారు. ఈ కార్యక్రమంలో నారాయణపురం సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి మాజీ ఎంపీపీలు గుత్త ఉమా ప్రేమ్చందర్ రెడ్డి బుజ్జి నాయక్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కరెంటుతు శ్రీను నాయక్ కాంగ్రెస్ నాయకులు దోనూరి జయపాల్ రెడ్డి మందుగుల బాలకృష్ణ మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నర్సింహ రాచకొండ రమేష్ బాబు చేనేత సహకార సంఘం ఉపాధ్యక్షులు పగిడిమర్రి విష్ణు కార్యదర్శి దోర్నాల అంజయ్య కోశాధికారి సంగిశెట్టి అనంత, డైరెక్టర్స్ మేకని యాదగిరి చేనేత నాయకులు చెరుపల్లి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# మేనేజర్ లేకపోతే..బాధ్యత కూడా లేదా?

- ప్రజల విశ్వాసాన్ని కోల్పోతున్న గిరిజన సహకార సంస్థ
- అధికారుల మౌనం అనుమానాలకు తావిస్తోంది : జిల్లెల్ల నాగరాజు మాదిగ






**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని గిరిజన సహకార సంస్థలో గత కొంతకాలంగా అవినీతి, బలవంతపు వసూళ్లకు సంబంధించిన ఆరోపణలు వినిపిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది అని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు జిల్లెల్ల నాగరాజు మాదిగ ఆరోపించారు. గత నెలలో సంస్థలో విధులు నిర్వహిస్తున్న ఓ కంప్యూటర్ ఆపరేటర్ బలవంతపు వసూళ్లకు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చినప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి శాఖాపరమైన చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఈ వ్యవహారంలో రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయనే గుసగుసలు కూడా వినిపిస్తున్నాయని పేర్కొంటున్నారు. ప్రస్తుతం సంస్థకు శాశ్వత మేనేజర్ లేకపోవడంతో ఇన్‌చార్జి మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న డీఎం ఆ ఉద్యోగిని కాపాడేందుకు ప్రయత్నిస్తున్నారనే ఆరోపణలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఈ సందర్భంగా మహాదేవపూర్ మండల ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు జిల్లెల్ల నాగరాజు మాదిగ మాట్లాడుతూ, సంస్థకు చెడ్డ పేరు తీసుకొస్తున్న వ్యక్తులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సంస్థలో పారదర్శక పాలన ఉండేలా చూడాల్సిన బాధ్యత ఇన్‌చార్జి మేనేజర్‌పై ఉందని, ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉద్యోగిపై ఇప్పటివరకు చర్యలు ఎందుకు తీసుకోలేదో ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన కోరారు. గిరిజనుల సంక్షేమం కోసం పనిచేయాల్సిన సంస్థపై ఇటువంటి ఆరోపణలు రావడం బాధాకరమని, సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే విచారణ చేపట్టి వాస్తవాలను వెలికితీసి, తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# అన్నదాత కోసం ఆధ్యాత్మిక ప్రార్థనలు..!!

- వర్షాల కోసం వేదమంత్రాల నడుమ మహాయాగం
- కాళేశ్వరంలో వరుణుడి అనుగ్రహం కోసం విశేష పూజలు
- రైతు బాగుంటేనే దేశం బాగుంటుందంటూ వరుణ యాగం



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు సుభిక్షంగా జీవించాలని ఆకాంక్షిస్తూ కాళేశ్వర బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శనివారం వైభవంగా వరుణ పాశుపత రుద్రాభిషేకం మరియు వరుణ యాగం నిర్వహించారు. గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడగా, వేద పండితులు వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు, హోమాలు, అభిషేకాలు నిర్వహించారు. ఇటీవల వర్షాలు ఆశించిన స్థాయిలో లేకపోవడం, వ్యవసాయ పనులు మందగించడం, రైతుల్లో ఆందోళన నెలకొన్న నేపథ్యంలో ప్రకృతి అనుకూలించి సమృద్ధిగా వర్షాలు కురవాలని, చెరువులు, కుంటలు, వాగులు, నదులు జలకళను సంతరించుకోవాలని, పంటలు సమృద్ధిగా పండాలని సంకల్పించి ఈ మహాయాగాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వరుణ దేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, దేశంలో సకాలంలో వర్షాలు కురిసి ప్రతి రైతు కుటుంబం ఆనందంగా జీవించాలని, వ్యవసాయం అభివృద్ధి చెందాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని ప్రార్థించారు. ప్రకృతి సమతుల్యత నెలకొని ప్రతి గ్రామం పచ్చదనంతో కళకళలాడాలని, ప్రజలు ఆరోగ్యంగా, సుఖశాంతులతో జీవించాలని కోరుతూ యాగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, "అన్నదాత సంతోషంగా ఉంటేనే సమాజం సంతోషంగా ఉంటుంది. రైతు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతాయి. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని వర్షాలు సమృద్ధిగా కురవాలని ఈ వరుణ యాగాన్ని నిర్వహించాం" అని తెలిపారు. వర్షాభావ పరిస్థితులు తొలగిపోయి ప్రతి పొలం పచ్చని పంటలతో కళకళలాడాలని, భూమాత సస్యశ్యామలంగా మారాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘ సభ్యులు, వేద పండితులు, ఆలయ కమిటీ సభ్యులు, రైతులు, భక్తులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. యాగం విజయవంతంగా ముగియాలని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సుఖశాంతులు కలగాలని వేద పండితులు ఆశీర్వచనాలు అందించారు.

## పల్లెర్ల చేనేత సహకార సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన పొడుగు వెంకటేశం

- ఘనంగా సత్కరించిన మండల పద్మశాలి సంఘం

**ఆత్మకూరు(ఎం),జూలై18/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామం పల్లెర్ల చేనేత సహకార సంఘం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన పొడుగు వెంకటేశంని శనివారం రోజు మండల పద్మశాలి సంఘం తరుపున శాలువతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం మండల ప్రధాన కార్యదర్శి గాడిపల్లి ఉదయ్ కుమార్ కోరటికల్ మాజీ సర్పంచ్ పెండెం పురుషోత్తం, రహీంఖాన్ పేట చేనేత సహకార సంఘం అధ్యక్షులు శ్రీరాముల భావన ఋషి, ఉపాధ్యక్షులు హరీష్, కార్యదర్శి తాటి లక్ష్మణ్, కోశాధికారి రెగోటి భారతి పాండురంగం, డైరెక్టర్లు గంజి విజయలక్ష్మి, నరహరి, లక్ష్మీనర్సు, మురళీ కృష్ణ, సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.





## రాఘవాపురంలో పత్తి వేసిన రైతు వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన వ్యవసాయ విస్తరణాధికారి

**ఆత్మకూరు(ఎం),జూలై18/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం రాఘవాపురం గ్రామంలో అధిక సాంద్రత పద్ధతిలో పత్తిని సాగు చేసిన చిలుముల నర్సింహారెడ్డి వ్యవసాయ క్షేత్రాన్ని పల్లెర్ల క్లస్టర్ వ్యవసాయ విస్తరణాధికారి ముప్పిడీ అనిల్ కుమార్ శనివారం రోజు సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారు రైతులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు.

## కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

సోనం వాంగ్ చుక్ దీక్ష విరమించేందుకు కేంద్ర చొరవ చూపాలి



**ఆత్మకూరు(ఎం),జూలై18/క్రైమ్ మిర్రర్:** ఇటీవల కేంద్ర ప్రభుత్వ వైఫల్యంతో నీట్ పరీక్ష లీకేజ్ వల్ల నష్టపోయిన విద్యార్థుల కోసం గత 20 రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న పర్యావరణవేత్త సామాజిక ఉద్యమకారుడు సోనం వాంగ్ చుక్ డిమాండ్లకు తలవంచి కేంద్ర ప్రభుత్వ విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి. అలాగే నీట్ పరీక్ష రద్దుచేసి నష్టపోయిన విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాం. వెంటనే కేంద్ర మంత్రివర్గం నుంచి విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధానును తప్పించి కేంద్ర ప్రభుత్వం తన నిబద్ధతను చాటుకోవాలని కోరుతున్నాం. లేకుంటే రాబోయే రోజుల్లో విద్యార్థులు నిరుద్యోగులు కేంద్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరిస్తున్నాం అని యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మండల కన్వీనర్ యెలగందుల మహేష్ అన్నారు.

## ఈశాని రెడ్డి పుట్టినరోజు సందర్భంగా భువనగిరి రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన తల్లిదండ్రులు

**ఆత్మకూరు(ఎం),జూలై18/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామ పంచాయతీ పాలక వర్గ సభ్యులు బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు సామ నరేందర్ రెడ్డి-విద్య దంపతుల కూతురు ఈశాని రెడ్డి పుట్టినరోజు సందర్భంగా భువనగిరి రేణుక ఎల్లమ్మ తల్లి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మ వారి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం రాయగిరి గ్రామ పరిధిలోని సహృదయ అనాథ ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు. ఆశ్రమ నిర్వాహకులు , వృద్ధులు చిన్నారి సామ ఈశాని రెడ్డిని భగవంతుని ఆశీస్సులతో చల్లగా ఉండాలని దీవించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.





## ఈషా ఫౌండేషన్ గ్రామోత్సవ్ త్రో బాల్ విజేతగా ఆత్మకూరు (ఎం)మండలంకు చెందిన రాణి రుద్రమదేవి జట్టు

**ఆత్మకూరు(ఎం),జూలై18/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాల గ్రౌండ్స్ లో ఈషా ఫౌండేషన్ నిర్వహిస్తున్న గ్రామోత్సవ్ క్రీడత్సవాలలో భాగంగా మాహిళా త్రో బాల్ క్రీడలో వివిధ విభాగాలలో పోటీ పడి శనివారం జరిగిన ఫైనల్లో ఆత్మకూరు(ఎం) మండలంకు చెందిన రాణి రుద్రమదేవి జట్టు కోటమర్తికి చెందిన జట్టుపై గెలుపొంది యాదాద్రి భువనగిరి జిల్లా విజేతగా నిలిచింది.ఈ సందర్భంగా జట్టు సభ్యులైన రచ్చ పల్లవి,మల్లం శ్రీలత, తవిటి హేమలత,ఆశ మమత, బొడ్డు సరిత, రాచమల్ల హర్షిత, మోలుగురి లక్ష్మీ ప్రహర్షిత, మోలుగురి మయూరిలను పలువురు అభినందించారు.

## ఎన్యూమరేషన్ పాలలోని బిఎల్ ఓలకు సకాలంలో చెల్లించాలి

**సర్ ప్రక్రియలో అర్హత ఉన్న ఏ ఒక్కరికి కూడా ఓటు పోకుండా చూసుకోవాలి**

**చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి**

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: భారత ఎన్నికల కమిషన్ సర్ ప్రక్రియలో భాగంగా ఓటర్లకు అందించిన ఎన్యూమరేషన్ పారాలను సమగ్ర వివరాలతో బిఎల్ఓలకు సకాలంలో చెల్లించాలని, సర్ ప్రక్రియలు అర్హత ఉన్న ఏ ఒక్కరికి కూడా ఓటు హక్కు ఉండేటట్లుగా ఏ ఒక్కరికి ఓటు పోకుండా చూసుకోవాలని చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి బిఎల్వోలకు బిజెపి పార్టీ కార్యకర్తలకు సూచించారు. వికారాబాద్ జిల్లా పరిగి మున్సిపాలిటీలోని 18వ వార్డులోని 210,211,212 బూతులను వికారాబాద్ జిల్లా కన్వీనర్ కరణం ప్రహ్లాద రావు ఎస్ఐఆర్ నియోజకవర్గ కన్వీనర్ కేశవులు జిల్లా ప్రధాన కార్యదర్శి పెంటయ్య గుప్తా, బిజెపి నాయకులు ముకుంద నాగేశ్వర్ గార్లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ అరత గల ప్రతి ఒక్కరికి ఎన్యూమరేషన్ పారాలు అందేలా చూడడంతో పాటు సమగ్ర వివరాలతో నిర్దేశిత గడువులోగా తిరిగి స్వీకరించి డిజిటలైజేషన్ చేయాలని బిఎల్ఎ వెంకటేష్ సూచించారు. సర్ ఎన్యూమరేషన్ పారాల పంపిణీ స్వీకరణ డిజిటలైజేషన్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత బి ఎల్ ఓ లైన మహేందర్ విజయలక్ష్మి లక్ష్మీ యాదమ్మలతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కుల్కచర్ల గ్రామ సర్పంచ్ వార్వాళ్ళ అంజిలయ్య, మైపాల్,మల్లేష్,వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



# పత్తిలో అధిక సాంద్రత నాటే విధానంలో అధిక దిగుబడులు పొందవచ్చు

**ఆత్మకూరు(ఎం),జూలై18/క్రైమ్ మిర్రర్:** తెలంగాణ రాష్ట్రంలో పత్తి ప్రధాన వాణిజ్య పంట. ప్రతి సంవత్సరం సుమారు 45--50 లక్షల ఎకరాలలో పత్తి సాగు జరుగుతోంది. పత్తి సాగుకు లోతైన, అధిక నీటి నిల్వ సామర్థ్యం కలిగిన నల్ల నేలలు అత్యంత అనుకూలమైనవి. అయినప్పటికీ, రాష్ట్రంలో తేలికపాటి ఎర్ర నేలలు మరియు మధ్యస్థ నేలలలో కూడా పత్తి విస్తృతంగా సాగు చేస్తున్నారు.ఇటీవలి కాలంలో వాతావరణ మార్పులు,కూలీల కొరత, సాగు వ్యయాల పెరుగుదల, గులాబీ రంగు కాయ తొలుచు పురుగు ఉధృతి, అధిక శాఖీయ పెరుగుదల వంటి కారణాల వల్ల పత్తి దిగుబడులు ఆశించిన స్థాయిలో రావడం లేదు.ఈ పరిస్థితులను అధిగమించి, ముఖ్యంగా తేలికపాటి మరియు మధ్యస్థ నేలల్లో అధిక దిగుబడులు సాధించేందుకు అధిక సాంద్రత పత్తి సాగు విధానం (హెచ్.డి.పి.ఎస్)ను శాస్త్రవేత్తలు రైతులకు పరిచయం చేసింది. ఈ విధానంలో సాధారణ పద్ధతితో పోలిస్తే ఎకరాకు మొక్కల సంఖ్యను పెంచి, మొక్కల ఎదుగుదలను నియంత్రించడం ద్వారా అధిక దిగుబడులు సాధించే అవకాశం ఉంటుంది. అధిక సాంద్రత పత్తి సాగు అంటే ఏమిటీ?అధిక సాంద్రత పత్తి సాగు (హెచ్.డి.పి.ఎస్) అనేది ఒకే విస్తీర్ణంలో సాధారణ పద్ధతితో పోలిస్తే ఎక్కువ సంఖ్యలో మొక్కలను నాటి, వాటి శాఖీయ పెరుగుదలను నియంత్రించి, అధిక సంఖ్యలో కాయలు ఏర్పడేలా చేసే శాస్త్రీయ సాగు విధానం. ఈ విధానంలో మొక్కలు త్వరగా పూత మరియు కాయల దశలోకి ప్రవేశించి, పంట సమానంగా ఎదుగుతుంది. ఫలితంగా పంట త్వరగా పరిపక్వానికి చేరుకొని, తక్కువ వ్యవధిలోనే అధిక దిగుబడులు మరియు మెరుగైన నాణ్యత గల పత్తిని పొందే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా తేలికపాటి మరియు మధ్యస్థ నేలల్లో ఈ పద్ధతి ద్వారా సాధారణ సాగుతో పోలిస్తే మెరుగైన ఉత్పాదకతను సాధించవచ్చు. హెచ్.డి.పి.ఎస్ కు అనువైన హైబ్రిడ్లు: హెచ్.డి.పి.ఎస్ లో తక్కువ శాఖీయ పెరుగుదల, త్వరగా పరిపక్వత, సమకాలీన కాయల ఏర్పాట్లు, అధిక పీచు నాణ్యత, మంచి కాయల తెరుచుకునే లక్షణాలు కలిగిన హైబ్రిడ్లను మాత్రమే ఎంపిక చేయాలి.ప్రో.జయశంకర్ తెలంగాణ అగ్రి యూనివర్సిటీ పరిశీలనల్లో ఎన్.సి.ఎస్-2778 బి.టి2(అర్మిత),ఎన్.సి.ఎస్-7788 బి.టి2 (విన్నర్), ఎన్.సి.ఎస్-927 బి.టి2 (సిరి) వంటి హైబ్రిడ్లు మంచి ఫలితాలు చూపాయి. సిఫార్సు చేసిన మొక్కల సాంద్రత: 90 ఐ 15 సెం.మీ విత్తన దూరంలో 29,040 మొక్కలు/ఎకరా,90 ఐ 20 సెం.మీ విత్తన దూరంలో 22,338 మొక్కలు/ఎకరా,90 ఐ 22.5 సెం.మీ విత్తన దూరంలో 19,360 మొక్కలు/ ఎకరా,ఈ విధానం ద్వారా పైన తెలిపిన మొక్కల సాంద్రత ఉంటుంది. మొక్కల ఎదుగుదల నియంత్రణ: అధిక సాంద్రత పత్తి సాగులో మొక్కల మధ్య దూరం తక్కువగా ఉండటం వల్ల మొక్కల మధ్య కాంతి, పోషకాలు మరియు నీటి కోసం పోటీ ఎక్కువగా ఉంటుంది. ఈ పరిస్థితిలో మొక్కలు అధిక శాఖలు, ఆకులు పెంచి ఏపుగా పెరిగే అవకాశం ఉంది. అందువల్ల పెరుగుదల నియంత్రణ అత్యంత ముఖ్యమైన యాజమాన్య ప్రక్రియ.అధిక వర్షాల వలన మొక్క శాఖీయ పెరుగుదల ఎక్కువ ఉన్నచో చమత్కార్ (మెపిక్వాట్ క్లోరైడ్ 5% ఏఎస్) ను విత్తిన 45 రోజుల తరువాత 1.0మీ.లి/లీటర్, విత్తిన 65 రోజుల తరువాత 1.5 మీ.లి/లీటర్,తప్పని పరిస్థితుల్లో



విత్తిన 85 రోజుల తరువాత పంట శాఖీయ పెరుగుదల ఎక్కువ ఉంటే 1.5మీ.లి/లీటర్ ఉపయోగించాలి.తద్వారా శాఖీయ పెరుగుదల తగ్గి, పూత,కాయల వృద్ధికి అనుకూలంగా మారి అధిక దిగుబడులు పొందే అవకాశం ఉంది.

**హెచ్ డి పి ఎస్ ప్రయోజనాలు:**

హెచ్ డి పి ఎస్ విధానంలో పత్తి సాగు వల్ల ఎకరాకు మొక్కల సంఖ్య ఎక్కువ ఉండడం వలన కలుపు సమస్య తగ్గడంతో పాటు భూమి, నీరు, ఎరువులు వంటి వనరులను సమర్ధవంతంగా వినియోగించుకోవచ్చు. మొక్కల ఎత్తు నియంత్రణలో ఉండడం వలన, గాలివానల కారణంగా పంట పడిపోవడం కూడా తగ్గుతుంది. ఈ విధానంలో పంట త్వరగా పరిపక్వతకు చేరుకోవడంతో పాటు అధిక దిగుబడి సాధించే అవకాశం ఉంటుంది.ఈ విధానంలో పంటకాలం డిసెంబర్ మొదట్లోనే పూర్తి అవుతునందున గులాబీ రంగు పురుగు(పి.బి.డబ్ల్యూ)ఉధృతిని అరికట్టవచ్చు,ఒకేసారి పత్తి పరిపక్వతకు రావడం వల్ల యాంత్రిక కోతకు అనుకూలంగా ఉంటుంది. ఫలితంగా సాగు వ్యయం తగ్గి, రైతులకు అధిక నికర ఆదాయం లభించే అవకాశాలు పెరుగుతాయి. ముగింపు: మారుతున్న వాతావరణ పరిస్థితులు, పెరుగుతున్న సాగు వ్యయాలు, కూలీల కొరత వంటి సవాళ్ల నేపథ్యంలో అధిక సాంద్రత పత్తి సాగు విధానం (హెచ్.డి.పి.ఎస్) పత్తి సాగులో ఒక శాస్త్రీయ, లాభదాయకమైన ప్రత్యామ్నాయంగా నిలుస్తోంది. ఈ విధానంలో భూమి, నీరు, ఎరువులను సమర్ధవంతంగా వినియోగించి, తక్కువ కాలంలో అధిక దిగుబడిని సాధించే అవకాశం ఉంది. అయితే, ఆశించిన ఫలితాలు పొందాలంటే సిఫార్సు చేసిన హైబ్రిడ్, మొక్కల సాంద్రత, సమతుల్య పోషక యాజమాన్యం, మొక్కల ఎదుగుదల నియంత్రణ, సమగ్ర చీడపీడల నిర్వహణ మరియు సరైన సమయంలో వ్యవసాయ పనులను తప్పనిసరిగా చేపట్టాలి. వ్యవసాయ శాఖ మరియు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం సిఫార్సులను అనుసరించి హెచ్.డి.పి.ఎస్ ను అమలు చేస్తే రైతులు అధిక దిగుబడి, మెరుగైన నాణ్యత, తక్కువ సాగు వ్యయంతో అధిక ఆదాయాన్ని పొందగలరు. అంటున్నయాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం వ్యవసాయ విస్తరణ అధికారి ముప్పిడి అశోక్ కుమార్, బి.ఎస్సీ(అగ్రి) రైతులకు సూచనలు ఇచ్చారు.

# ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డిని కలిసిన చేనేత సంఘం నాయకులు



**చండూరు, క్రైమ్ మిర్రర్:** ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని హైదరాబాదులోని ఆయన నివాసంలో శనివారం చండూర్ చేనేత సంఘం అధ్యక్షుడు పున్న ధర్మేందర్, సంఘం నాయకులు కలిశారు. చేనేత సంఘ అభివృద్ధి గురించి,సంక్షేమ కార్యక్రమాల అమలు గురించి సహాయ సహకారాలు అందించాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కోడి గిరి బాబు,కలిమికొండ పారిజాత జనార్దన్, మాజీ కౌన్సిలర్ కోడి వెంకన్న,మాజీ డీసీసీ ఉపాధ్యక్షుడు పున్నరాజు, పట్టణ పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షుడు పులిపాటి ప్రసన్న, అధ్యక్షుడు గుర్రం బిక్షమయ్య, ప్రధాన కార్యదర్శి గంజి శ్రీనివాస్,చేనేత సంఘ కార్యదర్శి గంజి అశోక్,ఉపాధ్యక్షుడు చేరుపల్లి కృష్ణ, కోశాధికారి కోమటి ఓంకారం, డైరెక్టర్ లు తిరందాసు నర్సింహా, జూలూరు వెంకటేశం, యువనాయకుడు మస్న ఓంకారం తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలి

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (నాగర్ కర్నూల్):** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచడం, విద్యార్థుల విద్యా ప్రగతిని మెరుగుపరచడం, విద్యా నాణ్యతను ఉన్నత స్థాయికి తీసుకెళ్లడం ప్రతి విద్యాశాఖ అధికారి, ప్రతి ఉపాధ్యాయుడి ప్రధాన బాధ్యత అని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగాలంటే ముందుగా విద్యా ప్రమాణాలు మెరుగుపడాలని, తల్లిదండ్రుల్లో ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసాన్ని పెంపొందించే విధంగా ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని సూచించారు. శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మండల విద్యాధికారులు (ఎంఈఓలు), స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల (కేజీబీవీ) ప్రత్యేక అధికారులు, జిల్లా విద్యాశాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ విద్యార్థుల నమోదు, ప్రీ-ప్రైమరీ ప్రవేశాలు, ప్రభుత్వ పాఠశాలల్లో బోధన నాణ్యత, ఉపాధ్యాయుల హాజరు, పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు,పాఠశాలల అదనపు తరగతి గదుల నిర్మాణాలు, మధ్యాహ్న భోజన పథకం, కేజీబీవీల నిర్వహణ, పాఠశాలల్లో మౌలిక వసతులు తదితర అంశాలపై పాఠశాలల వారీగా కలెక్టర్ సమగ్రంగా సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ......, "కారణాలు చెప్పడం కాదు... ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచేలా విద్యా ప్రగతిని చూడండి. ప్రతి విద్యార్థి ఎంత నేర్చుకుంటున్నాడు, ఎంత అభివృద్ధి చెందుతున్నాడు, ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులకు ఎంత నమ్మకం పెరుగుతోంది అనేదే మన పనితీరుకు కొలమానం కావాలి అని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపులో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులు సమన్వయంతో పనిచేసి మంచి ఫలితాలు సాధించారని కలెక్టర్ అభినందించారు. జిల్లాలో విద్యార్థుల నమోదు పెరగడానికి కృషి చేసిన ప్రతి ఉపాధ్యాయుడికి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఇదే ఉత్సాహాన్ని కొనసాగించి జిల్లాను రాష్ట్రంలో ఆదర్శ జిల్లాగా నిలపాలని కోరారు. అయితే కొన్ని మండలాల్లో ప్రీ-ప్రైమరీ తరగతుల్లో విద్యార్థుల నమోదు ఆశించిన స్థాయిలో జరగలేదని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నెలాఖరు నాటికి ఐదేళ్లు నిండిన ప్రతి బాలబాలిక ప్రభుత్వ పాఠశాలలో నమోదు అయ్యేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. ప్రతి పాఠశాల పరిధిలోని గ్రామానికి సంబంధించిన వివరాలను సేకరించి, ఒక్కో విద్యార్థి



బాధ్యతను ఒక్కో ఉపాధ్యాయుడికి అప్పగించాలని సూచించారు. ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడి ప్రభుత్వ పాఠశాలలపై అవగాహన కల్పించాలని, ఒక్క చిన్నారి కూడా విద్యకు దూరం కాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...... ఈరోజు మనం ఉన్నత స్థానాల్లో ఉండడానికి ప్రధాన కారణం, ప్రభుత్వ పాఠశాలలే పునాది. మనమందరం ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివి ఎదిగాం. మన కుటుంబాలు, మన పిల్లలు మంచి స్థాయిలో ఉండడానికి ఆ పాఠశాలలే కారణం. ఇప్పుడు అదే ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యత మనందరిది. విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంచి ప్రభుత్వ పాఠశాలలను ప్రజల తొలి ఎంపికగా నిలబెట్టాలి అని కలెక్టర్ అన్నారు. తనకు ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలనే ఉద్దేశం ఏమాత్రం లేదని స్పష్టం చేసిన కలెక్టర్, విధుల్లో నిర్లక్ష్యం మాత్రం సహించబోమని హెచ్చరించారు. శుక్రవారం కల్వకుర్తిలో నిర్వహించిన ఆకస్మిక తనిఖీలో పాఠశాల ప్రాంగణం అపరిశుభ్రంగా ఉండడం, మధ్యాహ్న భోజనం తయారుచేసే ప్రదేశం అధ్వాన్నంగా ఉండడం, పిల్లల తరగతి గది కూలేస్థితిలో ఉండడం, మంచి తరగతి గదిని స్టాఫ్ రూమ్ గా మార్చి తాళం వేయడం, ప్రధానోపాధ్యాయుడు గైర్హాజరు కావడం, ఐదుగురు ఉపాధ్యాయుల్లో ఇద్దరు మాత్రమే విద్యార్థులకు బోధన నిర్వహించడం వంటి పరిస్థితులను ప్రత్యక్షంగా చూసిన తర్వాతే సంబంధిత ప్రధానోపాధ్యాయుడిని సస్పెండ్ చేయాల్సి వచ్చిందని జిల్లా కలెక్టరి సందర్భంగా వివరించారు. అది వ్యక్తిగత చర్య కాదని, విద్యార్థుల ప్రయోజనాల కోసమే తీసుకున్న పరిపాలనా నిర్ణయమని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ఎంఈఓలు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్లు, ఎస్జీటీలు, ఇతర ఉపాధ్యాయులు ఎవరైనా అనుమతి లేకుండా గైర్హాజరైతే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఈ సందర్భంగా హెచ్చరించారు.



# గురుకుల విద్యార్థులకు నాణ్యమైన విద్య, పోషకాహారం అందించాలి

### తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ శనివారం ఆకస్మికంగా సందర్శించి విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న విద్యా, వసతి, భోజన, ఆరోగ్య సౌకర్యాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పాఠశాలకు చేరుకున్న జిల్లా కలెక్టర్‌కు విద్యార్థులు, ఉపాధ్యాయులు సంప్రదాయబద్ధంగా ఘన స్వాగతం పలికారు. అనంతరం పాఠశాలలోని వివిధ విభాగాలను సందర్శించిన కలెక్టర్ విద్యార్థుల వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం గురుకుల విద్యాసంస్థల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. సమాజంలోని పేద, వెనుకబడిన, మైనార్టీ వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించి వారిని ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలనే లక్ష్యంతో ప్రభుత్వం గురుకుల వ్యవస్థను మరింత బలోపేతం చేస్తోందన్నారు. విద్యార్థులు పట్టణ ప్రాంతాల్లోని ప్రైవేట్ విద్యాసంస్థలకు ఏమాత్రం తీసిపోని విధంగా విద్య, వసతి, పోషకాహారం, క్రీడలు, వైద్య సేవలు, ఆధునిక సౌకర్యాలు అందించే దిశగా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని చెప్పారు. గురుకుల విద్యాసంస్థలు కేవలం విద్య బోధించే కేంద్రాలు మాత్రమే కాకుండా విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే వేదికలని పేర్కొన్నారు. ఇక్కడ చదువుతున్న ప్రతి విద్యార్థి అందుబాటులో ఉన్న అవకాశాలను పూర్తిగా సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలని సూచించారు. క్రమశిక్షణ, అంకితభావం, నిరంతర శ్రమ ఉంటే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చని, విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని ప్రోత్సహించారు. విద్యతో పాటు విద్యార్థుల ఆరోగ్యం, పోషకాహారం, మానసిక వికాసం, వ్యక్తిత్వ వికాసం, క్రీడా నైపుణ్యాల అభివృద్ధికి కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. ఆరోగ్యవంతమైన విద్యార్థులే మంచి ఫలితాలు సాధించగలరని పేర్కొంటూ, ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారాన్ని ప్రతి విద్యార్థికి నాణ్యతతో అందించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందన్నారు. విద్యార్థుల ఆరోగ్యంతో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడకూడదని, ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత, భద్రతా ప్రమాణాల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించడమే కాకుండా వారిలో నైతిక విలువలు, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందించేలా మార్గనిర్దేశం చేయాలని సూచించారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారిని వివిధ రంగాల్లో ప్రోత్సహించాలని, పోటీ పరీక్షలు, ఉన్నత విద్య అవకాశాలపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి సామర్థ్యాన్ని వెలికితీసి ఉన్నత శిఖరాలకు చేరుకునేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. గురుకుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, హాస్టల్ నిర్వహణ, పరిశుభ్రత, తాగునీటి సదుపాయం, భద్రతా చర్యల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. విద్యార్థులు సురక్షితమైన, ప్రశాంతమైన, పరిశుభ్రమైన వాతావరణంలో విద్యాభ్యాసం కొనసాగించేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా స్పందనాత్మక వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు.

# పరిగి అభివృద్ధికి మరో మైలురాయి -- రూ.185 కోట్ల హ్యామ్ రోడ్ల పనులకు శ్రీకారం



రాష్ట్ర మంత్రులు,కోమటిరెడ్డి వెంకటరెడ్డి శ్రీధర్ బాబు ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:పరిగి మున్సిపాలిటీ పరిధిలోని సుల్తాన్పూర్ గేట్ వద్ద రూ.185 కోట్ల వ్యయంతో చేపట్టనున్న హ్యామ్ రహదారి అభివృద్ధి పనులకు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి వికారాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి,పరిగి ఎమ్మెల్యే, టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ (సర్) డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి గార్ల చేతుల మీదుగా శనివారం ఘనంగా శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన అనంతరం సుల్తాన్‌పూర్ గేట్ నుంచి ఏబీఎస్ ప్లాజా వరకు భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులతో ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.పరిగి పట్టణంలోని ఏబీఎస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన పీఏసీఎస్ నూతన పాలకవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమం,కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ బలోపేతం,అభివృద్ధి కార్యక్రమాల అమలు,ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంపై నాయకులు కార్యకర్తలు పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య,డీసీసీ అధ్యక్షుడు ధారాసింగ్,జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,మున్సిపల్ చైర్‌పర్సన్,మార్కెట్ కమిటీ చైర్మన్లు, జిల్లా అధికారులు,పరిగి నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## ఇసుక ట్రాక్టర్ పట్టివేత..కేసు నమోదు

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** మండల పరిధిలోని గుండూరు గ్రామం వద్ద శుక్రవారం రాత్రి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ను పట్టుకొని ట్రాక్టర్ డ్రైవర్ యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కురుమూర్తి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే అట్టి వాహనాలు సీజ్ చేస్తామని ఎస్సై హెచ్చరించారు.

## కనిపించకుండా పోయిన వ్యక్తి ఆచూకీ లభ్యం

### విస్తృత గాలింపు అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించిన మర్రిగూడ పోలీసులు

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** సరికొండ గ్రామానికి చెందిన వ్యక్తి అదృశ్యం కేసును మర్రిగూడ పోలీసులు చేదించారు. తన అత్తగారి ఊరు అయిన మర్రిగూడ మండలం, వట్టిపల్లి గ్రామానికి వచ్చిన పడకంటి మహేష్ (38) అనే వ్యక్తి, కనిపించకుండా పోయిన కేసును మర్రిగూడ పోలీసులు, శుక్రవారం విజయవంతంగా ఆచూకీ కనుగొని కుటుంబ సభ్యులకు క్షేమంగా అప్పగించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పడకంటి మహేష్ అనే వ్యక్తి తన భార్య శివలీలతో, అత్తగారి ఊరు అయిన వట్టిపల్లి గ్రామానికి వచ్చారు. 12 మే 2026 ఉదయం సుమారు 10:30 గంటల సమయంలో, ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో ఆయన భార్య శివలీల మర్రిగూడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఫిర్యాదు అందిన వెంటనే పోలీసులు వివిధ ప్రాంతాల్లో గాలింపు చర్యలు చేపట్టారు. అందిన సమాచారాన్ని విశ్లేషిస్తూ విస్తృతంగా అన్వేషణ కొనసాగించిన పోలీసులు, శుక్రవారం మహేష్ ఆచూకీని గుర్తించారు. ప్రజలు తమ పరిసరాల్లో ఎవరైనా కనిపించకుండా పోయినట్లు గుర్తిస్తే, అనుమానాస్పద పరిస్థితులు కనిపించినప్పుడు, వెంటనే సమీప పోలీస్ స్టేషన్కు సమాచారం అందించాలని ఎస్ఐ రాంబాబు ప్రజలకు సూచించారు. ఇటువంటి సందర్భాల్లో ప్రజల సహకారం పోలీసుల అన్వేషణకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహేష్ ఆచూకీ గుర్తించడంలో సహకరించిన ప్రజలకు, సమాచారం అందించిన వారికి, వార్తలను ప్రచురించి సహకరించిన మీడియా ప్రతినిధులకు, పోలీసులకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



## ఔషధాల కొనుగోళ్ల అవినీతిపై సమగ్ర విచారణ చేపట్టాలని వినతి పత్రం

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** గాంధీ ఆసుపత్రిలో స్థానిక కొనుగోళ్ల (లోకల్ పర్చేస్) పేరుతో 7 కోట్ల విలువైన ఔషధాలకు13 కోట్ల బిల్లులు పెట్టి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాలని పివైఎల్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్ష, కార్యదర్శులు బి.ఎస్.కృష్ణ, కొల్లూర్ భీమేష్ లు డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈ సంఘటనపై మాట్లాడుతూ ఇలాంటి అవినీతికి పాల్పడిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చే ప్రతి రూపాయి ప్రజలు చెల్లించే పన్నుల సొమ్ము, ఆ నిధులను పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు వినియోగించాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుంది. కానీ ఆ నిధులను పై అధికారుల కన్నుగప్పి కొందరు అవినీతి అధికారులు, కాంట్రాక్టర్లు కుమ్మక్కై దోచుకుంటున్నారు. ఒకవైపు ప్రభుత్వ ఆస్పత్రుల్లో మందులు లేవని చెప్పి, రోగులను బయట మెడికల్ షాపులకు పంపుతూ, మరోవైపు కోట్ల రూపాయల అవినీతి ఆరోపణలు వెలుగులోకి రావడం క్షమించరాని నేరం. వైద్యారోగ్య శాఖ నిబంధనల ప్రకారం ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఔషధాల కొనుగోళ్లు తెలంగాణ మెడికల్ సర్వీసెస్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ద్వారా పారదర్శక ఈ-టెండర్ విధానంలో జరగాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే పరిమిత స్థాయిలో లోకల్ పర్చేస్ కు అవకాశం ఉంటుందని చెప్పారు. అలాగే ప్రతి కొనుగోలులో నాణ్యత ప్రమాణాలు, బ్యాచ్ నెంబర్లు, గడువు తేదీలు, స్టాక్ రిజిస్టర్ నిర్వహణ, ఆడిట్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఉన్నా, పట్టించుకోవడంలేదు. ఈ నిబంధనలను ఉల్లంఘించి అధిక ధరలకు కొనుగోళ్లు, తప్పుడు బిల్లులు, నాసిరకం మందుల సరఫరా లేదా అవసరం లేని మందులను కొనుగోలు చేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరుతున్నాము. గత కొద్ది రోజుల క్రితం ప్రోగ్రెసివ్ యూత్ లీగ్ (పి.వై.ఎల్) అనేక సర్వేలు చేశాము. ముఖ్యంగా పూర్తిస్థాయిలో మందులు ఇవ్వకుండా నామమంత్రంగా ఒకటి రెండు ఇస్తూ బయట ప్రైవేట్ మెడిసిన్ తీసుకోవాలని



చెప్తున్నారు. ఎమర్జెన్సీ వార్డుల్లో ఏకంగా ప్రైవేట్ మెడిసిన్ అమ్ముతున్న పరిస్థితి గాంధీలో కనబడుతోంది. టాయిలెట్స్ నుండి మెదలుకొని ఇష్టానుసారంగా డబ్బులు వసూలు చేస్తూ స్ట్రక్చర్ లు కూడా దొరకని దుస్థితి ఉంది. స్కానింగ్ సెంటర్లు ఎక్కువ సంఖ్యలో లేక ఎమర్జెన్సీ వచ్చిన పేషెంట్స్ రోజులు వెయిటింగ్ చేయాల్సి వస్తుంది. కనీసం కాటన్ కూడా లేదని, వీల్ చైర్ కూడా ఎక్కువ సంఖ్యలో పని చేయడం లేవు, అంబులెన్స్ వస్తే వీల్ చైర్స్ లేక అంబులెన్స్నే ఆగాల్సి వస్తుంది. పూర్తి స్థాయిలో బెడ్లు, బెడ్ షీట్స్ కూడా లేవు. సెలైన్ స్టాండ్స్ కూడా లేవు. ఎక్సరే రిపోర్ట్ మొబైల్లో ఫోటో తీసుకోవాలనడంతో పేషంట్స్ ఇబ్బంది పడుతున్నారు. ఎమర్జెన్సీ వార్డులో జూనియర్ డాక్టర్లు మాత్రమే అందుబాటులో ఉంటున్నారు. ప్రైవేట్ మందుల షాపులో బిల్లులు ఇవ్వకుండా, అదనపు రేట్లకు అమ్ముతూ 20% డిస్కౌంట్ ఇవ్వడం లేదు. అలాగే ప్రతి విభాగంలో టాయ్లెట్స్ అధ్వానంగా ఉన్నాయి. పేషంట్స్ దగ్గర సిబ్బంది డబ్బులు వసూలు చేస్తున్నారు. టాయిలెట్ నుండి మొదలుకొని స్కానింగ్ సెంటర్ల వరకు డబ్బులు వసూలు చేస్తున్నారు. కావున దీనిపై పరిశీలించి ఈ సమస్యలను పరిష్కరించాలని కోరారు లేనియెడల ఉద్యమ కార్యచరణ తీసుకుంటామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి కుంభోజు కిరణ్, పి వై గ్రేటర్ హైదరాబాద్ నాయకులు సీఎం సుధాకర్, కార్తీక్, విజయ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## విద్యార్థుల సమగ్ర వికాసానికి సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయి.



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** జిల్లెలగూడలోని లార్డ్స్ హైస్కూల్ ప్రీ-ప్రైమరీ విద్యార్థుల కోసం ఆషాఢ ఆహ్లాదోత్సవం -- మెహందీ ఫెస్టు అత్యంత వైభవంగా నిర్వహించింది. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఆషాఢ మాస విశిష్టతను చిన్నారులకు పరిచయం చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. రంగురంగుల సంప్రదాయ దుస్తుల్లో అలంకరించుకున్న చిన్నారులు మెహందీతో పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొని అందరినీ అలరించారు. తల్లిదండ్రులు కూడా చిన్నారులతో కలిసి ఆనందోత్సాహాలతో ఈ వేడుకను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ సిద్ధాల బీరప్ప మాట్లాడుతూ, విద్యార్థులకు పుస్తక విద్యతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, కుటుంబ విలువలను చిన్నప్పటి నుంచే అలవాటు చేయడం ప్రతి విద్యాసంస్థ బాధ్యత అని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు పిల్లల్లో సంస్కృతి పట్ల గౌరవాన్ని పెంపొందిస్తాయని అన్నారు. బెర్లు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల సమగ్ర వికాసానికి విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఎంతో అవసరమని తెలిపారు. పాఠశాల నిర్వహిస్తున్న ఇటువంటి వినూత్న కార్యక్రమాలు పిల్లలలో ఆత్మవిశ్వాసం, సామాజిక అవగాహన, సృజనాత్మకతను పెంపొందిస్తాయని కొనియాడారు. డైరెక్టర్ సిద్ధాల శ్రీలత మాట్లాడుతూ, భారతీయ పండుగలు, ఆచారాలు, సంప్రదాయాల వెనుక ఉన్న గొప్ప భావాన్ని చిన్నారులకు ఆనందదాయకమైన పద్ధతిలో పరిచయం చేయడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని తెలిపారు. ఆటలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా నేర్చుకునే విద్య పిల్లల మదిలో చిరస్థాయిగా నిలుస్తుందని ఆమె పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయులు ఎం.ఎల్. మారియన్ మాట్లాడుతూ, ఆషాఢ మాసం ప్రకృతి పచ్చదనానికి, కుటుంబ బంధాలకు, ఆధ్యాత్మిక చైతన్యానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. ఈ నెలలో మహిళలు మెహందీ ధరించడం ఆనందం, ఆరోగ్యం, శుభసూచకతకు ప్రతీకగా భావిస్తారని వివరించారు. చిన్నారులకు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించడంతో పాటు కుటుంబ సభ్యులతో అనుబంధాన్ని పెంపొందించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ వేడుకలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని మెహందీ అలంకరణలు, సంప్రదాయ వస్త్రధారణ, సాంస్కృతిక ప్రదర్శనలతో కార్యక్రమాన్ని కనులపండువగా మార్చారు. భారతీయ సంస్కృతి సౌందర్యాన్ని ప్రతిబింబించిన ఈ ఆషాఢ మెహందీ ఉత్సవం అందరికీ చిరస్మరణీయమైన అనుభూతిని మిగిల్చిందని తెలిపారు.

# కోతుల బెడదకు చెక్... చౌటుప్పల్ ప్రజలకు ఊరట..



-మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్



**చౌటుప్పల్,జూలై 18, క్రైమ్ మిర్రర్:** యాదాద్రి జిల్లా, చౌటుప్పల్ పుర ఏళ్ల తరబడి వేంబేలు ఎత్తిస్తున్న కోతుల బెడదకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. మున్సిపల్ చైర్ పర్సన్, పాలకవర్గం తీసుకున్న నిర్ణయం మేరకు కోతుల తరలింపుకు కార్యక్రమాన్ని ప్రారంభించారు. చౌటుప్పల్ పురపాలక సంఘం పరిధిలో గత కొన్ని సంవత్సరాలుగా తీవ్రంగా ఉన్న కోతుల బెడదను నివారించేందుకు మున్సిపల్ చైర్ పర్సన్ ఆదేశాల మేరకు మున్సిపల్ యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టింది. పట్టణ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని,మున్సిపల్ చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ ప్రత్యేక చొరవతో ఆంధ్రప్రదేశ్ రాజమండ్రి నుండి ప్రత్యేక కోతులు పట్టే నిపుణుల బృందాన్ని రప్పించారు. ఈ బృందం చౌటుప్పల్ పట్టణంలో విద్యానగర్, హెచ్పి గ్యాస్, కచ్చీరు ప్రాంతాల వద్ద ప్రత్యేక బోనులను ఏర్పాటు చేయించారు. ఈ క్రమంలో శనివారం ఉదయం రాజమండ్రి బృందం సుమారు 211 కోతులను బంధించారు. పట్టుబడిన కోతులను సురక్షితంగా ములుగు జిల్లాలోని మాటు కొండారు అటవీ ప్రాంతంలో వదిలివేయడానికి తరలించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మోగదాల పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. పట్టణ ప్రజల రక్షణ తమ ప్రథమ ప్రాధాన్యతన్నారు.గత కొన్నాళ్లుగా కోతుల వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించి ఈ ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లు వివరించారు. మున్సిపాలిటీని కోతుల బెడద నుండి విముక్తం చేసేందుకు ఈ చర్యలు కొనసాగుతాయని తెలిపారు. దీర్ఘకాలంగా ప్రజలను ఇబ్బందుల గురిచేస్తున్న సమస్యపై మున్సిపల్ చైర్ పర్సన్ దాలకవర్గం, అధికారులు, మున్సిపల్ సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించి చర్యలు ప్రారంభించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా మున్సిపల్ చైర్ పర్సన్, పాలకవర్గం తీసుకున్న నిర్ణయంతో పట్టణ ప్రజలకు కొంత ఉపశమనం లభించినట్లయింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు పాక చిరంజీవి,హన్ను మహమ్మద్, బద్రి గాలయ్య, చింతల ఉమామహేశ్వరి, నాయకులు , చింతల సాయిలు, బత్తుల దాసు , మున్సిపల్ అధికారులు ,సిబ్బంది పాల్గొని పర్యవేక్షించారు.



# ఘనంగా మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి జన్మదిన వేడుకలు

**చండూరు, క్రైమ్ మిర్రర్:** బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి జన్మదిన వేడుకలను చండూరులో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చండూరు ప్రధాన చౌరస్తాలో కేక్ కట్ చేసి, బాణసంచా పేల్చి, మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న కెసిఆర్ నాయకత్వంలో మంత్రిగా పనిచేసి రాష్ట్రవ్యాప్తంగా రైతులను ఆదుకోవడంలో, 24 గంటల ఉచిత కరెంటు ఇవ్వడంలో ప్రధాన పాత్ర పోషించారని, అంతేకాకుండా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రజలకు సాగు తాగునీరు అందించడంతో పాటు పలు అభివృద్ధి సంక్షేమ ఫలాలను విస్తృతంగా అందించిన ఘనత జగదీశ్ రెడ్డి కే దక్కిందని ఆయన సేవలను కొనియాడారు. బిఆర్ఎస్ మండల అధ్యక్షులడు బొమ్మరబోయిన వెంకన్న అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎత్తపు మధుసూదన్ రావు, మాజీ కౌన్సిలర్లు అన్నెపర్తి శేఖర్, గుంటి వెంకటేశం, మండల అధికార ప్రతినిధి బొడ్డు సతీష్, ఉపాధ్యక్షులు కురుపాటి సుదర్శన్, తేలుకుంట్ల జానయ్య, తేలుకుంట్ల చంద్రశేఖర్, గండూరి జనార్దన్, మహిళా నాయకురాలు పెండ్యాల గీత, సంఘపు సువర్ణ, తాడిశెట్టి సంతోష్, చొప్పరి దశరథ, సర్పంచులు రాంబాబు, వెంకటేశం, మహమ్మద్ గౌస్, వెంకటేశం, వెంకటేశ్వర్లు, బొమ్మరబోయిన రమేష్, మేక కరుణాకర్ రెడ్డి, అంజిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు గడువులోగా పూర్తి చేయాలి

**అభివృద్ధి పనులు గడువులోగా పూర్తి చేయాలి**

**గ్రామాభివృద్ధిలో శాఖల సమన్వయం కీలకం**

**-జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** నాగర్‌కర్నూల్ కొండారెడ్డిపల్లి గ్రామంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్ శనివారం సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం, జాప్యం చోటుచేసుకోకుండా అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని, ప్రతి పనిని నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కొండారెడ్డిపల్లి గ్రామ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే లక్ష్యంతో విద్య, వైద్యం, మౌలిక సదుపాయాలు, గృహ నిర్మాణాలు, రహదారులు, పారిశుద్ధ్యం, పచ్చదనం వంటి అనేక రంగాల్లో సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని చెప్పారు. గ్రామ ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అందుకు అనుగుణంగా ప్రతి శాఖ బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ నిధులతో చేపడుతున్న ప్రతి అభివృద్ధి పని ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా పూర్తవ్వాలని



ఆయన స్పష్టం చేశారు. ప్రజాధనం ఎంతో విలువైనదని, ఆ నిధులతో నిర్మిస్తున్న భవనాలు, రహదారులు, ఇతర మౌలిక సదుపాయాలు దీర్ఘకాలం ప్రజలకు ఉపయోగపడేలా అత్యుత్తమ ప్రమాణాలతో నిర్మించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. పనుల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం, జాప్యం లేదా నాణ్యత లోపాలు చోటుచేసుకోకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ నిర్వహించాలని ఆదేశించారు. గ్రామంలో కొనసాగుతున్న ప్రతి అభివృద్ధి కార్యక్రమానికి నిర్దిష్ట గడువులు ఉన్నాయని, ఆ గడువులను తప్పనిసరిగా పాటిస్తూ పనులను వేగవంతం చేయాలని సూచించారు. శాఖల మధ్య సమన్వయం లోపించకుండా పరస్పర సహకారంతో పనిచేస్తేనే అభివృద్ధి కార్యక్రమాలు సకాలంలో పూర్తవుతాయని పేర్కొన్నారు. ఏదైనా సాంకేతిక, పరిపాలనా లేదా ఇతర సమస్యలు ఎదురైతే వాటిని వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. విద్యా రంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్న కలెక్టర్, గ్రామంలో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల భవన పనులను వేగవంతంగా పూర్తి చేసి విద్యార్థులకు ఆధునిక సౌకర్యాలతో కూడిన విద్యా వాతావరణాన్ని అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. అదే విధంగా ఆరోగ్య సేవలను మరింత బలోపేతం చేయడానికి నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఇందిరమ్మ గృహాల నిర్మాణంలో అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, అర్హులైన ప్రతి లబ్ధిదారుడు సొంత ఇంటి కలను సాకారం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పన, రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, వీధి దీపాల ఏర్పాటు, గ్రామ సుందరీకరణ కార్యక్రమాలను సమన్వయంతో అమలు చేసి గ్రామ ప్రజలకు మరింత మెరుగైన వాతావరణాన్ని కల్పించాలని అధికారులను ఆదేశించారు. పచ్చదనం పెంపొందించడం, పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రమైన గ్రామ నిర్మాణం వంటి అంశాల్లో కూడా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రతి శాఖ తనకు అప్పగించిన పనుల పురోగతిని నిరంతరం సమీక్షిస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన అభివృద్ధి లక్ష్యాలను సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా కొండారెడ్డిపల్లి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా నిలపాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో డిప్యూటీ సీఈవో సీఈవో గోపాల్ నాయక్, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.